విశాలాంధ్ర

# లెండి ఇన్‌స్టిట్యూట్‌లో కెపాసిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర-డెంకాడ: ఆంధ్రప్రదేశ్ ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ కన్సార్టియం (ఏపిటిటీఓసి) లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎల్ఐఈటి) సంయుక్త ఆధ్వర్యంలో కెపాసిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (సిడిపి-2026)ను ప్రారంభించారు. మార్చి 6 నుండి మార్చి 8, 2026 వరకు మూడు రోజులపాటు నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం స్కిల్స్-ఫస్ట్ ఎకానమీలో ప్లేస్‌మెంట్స్ పునర్ నిర్వచనం అనే అంశంపై రాష్ట్రం నలుమూలల నుండి ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, ప్లేస్‌మెంట్ వృత్తిపరులను ఒక వేదికపైకి తీసుకువచ్చింది. లెండి ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలో జరిగిన ప్రారంభ సమావేశం సంప్రదాయ దీపప్రజ్వలనంతో ప్రారంభమైంది. అనంతరం వందే మాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సంగీత ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జేఎన్‌టీయూ-జీవీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.వి.సుబ్బారావు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆధునిక సాంకేతికతలు ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్ ఉద్యోగావకాశాలను దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థలు పరిశ్రమల మధ్య మరింత సమన్వయం అవసరం అని తెలిపారు. కార్యక్రమంలో క్వాంటమ్ ఏఐ గ్లోబల్ (హైదరాబాద్) వ్యవస్థాపకుడు, సీఈఓ సంజయ్ చిట్టోరే, ఏపీ టీపీఓల కన్సార్టియం అధ్యక్షుడు డా. ఎన్.వి.సురేంద్రబాబు, కార్యదర్శి డా. జగదీష్, లెండి ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపల్ డా. వి.వి.రామారెడ్డి, లెండి సెక్రటరీ, కరస్పాండెంట్ కె. శివరామకృష్ణ, వైస్ చైర్మన్ పి.శ్రీనివాసరావు, లెండి ఇన్‌స్టిట్యూట్ ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ డీన్ జి.ప్రకాష్ బాబు పాల్గొన్నారు.



07/03/2026 | Vizianagaram | Page : 2
Source : https://epaper.visalaandhra.com/

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# 'లెండి'లో సిడిపి ప్రారంభం

ప్రజాశక్తి- డెంకాడ

జొన్నాడ వద్ద లెండి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎపి స్టేట్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారుల కన్సార్టియం ఆధ్వర్యంలో కెపాసిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ( సిడిపి) ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ కన్సార్టియం( ఎపిటిపిఒసి), లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎల్ఐఇటి) సంయుక్త ఆధ్వర్యంలో కెపాసిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (సిడిపి-2026)ను ప్రారంభించారు. మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం 'స్కిల్స్-ఫస్ట్ ఎకానమీలో ప్లేస్‌మెంట్స్ పునర్ నిర్వచనం' అనే అంశంపై రాష్ట్రం నలుమూలల నుండి ప్రముఖ



సిడిపిలో మాట్లాడుతున్న ప్రతినిధి

విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, ప్లేస్‌మెంట్ వృత్తిపరులను ఒక వేదికపైకి తీసుకువచ్చింది. ముఖ్య అతిథిగా హాజరైన జెఎన్‌టియు జివి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వివి.సుబ్బారావు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆధునిక సాంకేతికతలు ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు, సాంకేతిక సామర్థ్యాలను పొందేలా ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్ ఉద్యోగావకాశాలను దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య మరింత సమన్వయం అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్వాంటమ్ ఏఐ గ్లోబల్ (హైదరాబాద్) వ్యవస్థాపకుడు, సిఇఒ సంజయ్ చిట్టోరే, ఎన్ఎక్స్‌టి ఏజెంట్ ఎఐ సిఇఒ నాగవీర్, ఎపిటిపిఒల కన్సార్టియం అధ్యక్షుడు డాక్టర్ ఎన్.వి సురేంద్రబాబు, కార్యదర్శి జగదీష్, లెండి ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపల్ వివి. రామారెడ్డి, సెక్రటరీ, కరస్పాండెంట్ కె.శివరామకృష్ణ, వైస్ చైర్మన్ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

Date: 2026-03-07, Edition:Vizianagaram, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

జ్యోతి
www.jyothidaily.com
07 Mar 2026
Jyothi

సంచలన దినపత్రిక జ్యోతి
www.jyothidaily.com
జాతీయ తెలుగు దినపత్రిక
శనివారం 07 । మార్చి । 2026



# లెండి కళాశాలలో కెపాసిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభం



**డెంకాడ, జ్యోతిన్యూస్:**

డెంకాడ మండలం జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇన్‌స్టిట్యూట్‌లో ఏపీ స్టేట్ ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ కన్సార్టియం ఆధ్వర్యంలో కెపాసిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ శుక్రవారం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ కన్సార్టియం మరియు లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (రా×జు) సంయుక్త ఆధ్వర్యంలో కెపాసిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభించారు. మూడు రోజులపాటు నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం "స్కిల్స్-ఫస్ట్ ఎకానమీ లో ప్లేస్‌మెంట్స్ పునర్ నిర్వచనం" అనే అంశంపై రాష్ట్రం నలుమూలల నుండి ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు మరియు ప్లేస్‌మెంట్ వృత్తిపరులను ఒక వేదికపైకి తీసుకువచ్చింది. లెండి ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలో జరిగిన ప్రారంభ సమావేశం సంప్రదాయ దీపప్రజ్వలనంతో ప్రారంభమైంది. అనంతరం వందే మాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సంగీత ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ వి. వి. సుబ్బారావు , జేఎన్‌టీయూ-జీవీ వైస్ ఛాన్సలర్, సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఆధునిక సాంకేతికతలు ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు మరియు సాంకేతిక సామర్థ్యాలను పొందేలా ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. అలాగే భవిష్యత్ ఉద్యోగావకాశాలను దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థలు మరియు పరిశ్రమల మధ్య మరింత సమన్వయం అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన క్వాంటమ్ ఏఐ గ్లోబల్ (హైదరాబాద్) వ్యవస్థాపకుడు మరియు సీఈఓ శ్రీ సంజయ్ బిట్టోరే ప్రధాన ప్రసంగం చేస్తూ క్యాంపస్ రిక్రూట్మెంట్‌లో చోటుచేసుకుంటున్న మార్పులు, నైపుణ్యాలు, ఆవిష్కరణలు మరియు పరిశ్రమ సిద్ధతకు పెరుగుతున్న ప్రాధాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టీపీఓల కన్సార్టియం అధ్యక్షుడు డా. ఎన్. వి. సురేంద్రబాబు, కార్యదర్శి డా. జగదీష్, లెండి ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపల్ డా. వి. వి. రామారెడ్డి, లెండి సెక్రటరీ మరియు కారెస్పాండెంట్ కె. శివరామకృష్ణ, వైస్ చైర్మన్



పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని లెండి ఇన్‌స్టిట్యూట్ ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ డీన్ జి. ప్రకాష్ బాబు తన బృందంతో కలిసి విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ డీన్లు, డైరెక్టర్లు, ప్లేస్‌మెంట్ అధికారులు, ట్రైనింగ్ భాగస్వాములు, అసెస్‌మెంట్ ఏజెన్సీలు, ఎడ్టెక్ సంస్థలు మరియు ఉన్నత విద్యా రంగ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో ప్లేస్‌మెంట్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే వేదికగా నిలిచింది.

ఆంధ్రప్రభ

# లెండిలో కెపాసిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం






డెంకాడ, మార్చి 6(ఆంధ్రప్రభ): ఆంధ్రప్రదేశ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ కన్సార్టియం, లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో కెపాసిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (సిడిపి-2026) ను శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమం మార్చి 6 నుండి మార్చి8 వరకు మూడు రోజులపాటునిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం స్కిల్స్-ఫస్ట్ ఎకానమీ లో ప్లేస్‌మెంట్స్ పునర్ నిర్వచనం అనే అంశంపై రాష్ట్రం నలుమూలల నుండి ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, ప్లేస్‌మెంట్ వృత్తిపరులను ఒక వేదికపైకి తీసుకువచ్చింది.లెండి ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలో జరిగిన ప్రారంభ సమావేశం సంప్రదాయ దీపప్రజ్వలనంతో ప్రారంభమైంది. అనంతరం వందే మాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సంగీత ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ వి. వి. సుబ్బారావు, జేఎన్‌టీయూ-జీవీ వైస్ ఛాన్సలర్, సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆధునిక సాంకేతికతలు ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు, సాంకేతిక సామర్థ్యాలను పొందేలా ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. అలాగే భవిష్యత్ ఉద్యోగావకాశాలను దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య మరింత సమన్వయం అవసరం అని తెలిపారు.ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన క్వాంటమ్ ఏఐ గ్లోబల్ (హైదరాబాద్) వ్యవస్థాపకుడు , సీఈఓ సంజయ్ చిట్టోరే ప్రధాన ప్రసంగం చేస్తూ క్యాంపస్ రిక్రూట్మెంట్‌లో చోటు చేసుకుంటున్న మార్పులు, నైపుణ్యాలు, ఆవిష్కరణలు ,పరిశ్రమ సిద్ధతకు పెరుగుతున్న ప్రాధాన్యం గురించి వివరించారు. ప్రారంభసమావేశంలో క్వాంటమ్ వ్యాలీ , ఎన్‌ఎక్స్ ఏజెంట్ ఏఐ సంస్థల ప్రతినిధులు కూడా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఎన్ ఎక్స్ టి ఏజెంట్ ఏఐ సీఈఓ నాగవీర్ ఆధ్వర్యంలో జరిగిన ఏఐ యుగంలో ప్లేస్‌మెంట్స్ , స్కిల్ ఆధారిత నియామకాలు అనే అంశంపై జరిగిన ప్యానెల్ చర్చ మొదటిరోజు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ చర్చలో రిక్రూట్మెంట్ ప్రక్రియలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సాంకేతికతల పాత్ర గురించి పాల్గొనేవారు చర్చించారు.ఈ కార్యక్రమంలో టి సి ఎస్, ఎస్ ఏ పి ఇండియా వంటి సంస్థల హెచ్ఆర్ నిపుణులు , ఇతర పరిశ్రమ భాగస్వాములు పాల్గొని పలు నిపుణుల ఉపన్యాసాలు మరియు ప్యానెల్ చర్చలు నిర్వహించనున్నారు. ఇవి భవిష్యత్ క్యాంపస్ రిక్రూట్మెంట్ ధోరణులు, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసే వ్యూహాలు వంటి అంశాలపై దృష్టి సారించనున్నాయి.ఈ కార్యక్రమం చివరి రోజున ప్లేస్‌మెంట్ అధికారుల మారుతున్న పాత్రపై చర్చలు జరగనున్నాయి. అనంతరం అరకులోయలో నెట్‌వర్కింగ్, పరస్పర సహకార కార్యక్రమాలు నిర్వహించి పాల్గొనే వారికి అనుభవాలు పంచుకునే అవకాశాన్ని కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టీపీఓల కన్సార్టియం అధ్యక్షుడు డా. ఎన్. వి. సురేంద్రబాబు, కార్యదర్శి డా. జగదీష్, లెండి ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపల్ డా. వి. వి. రామారెడ్డి, లెండి సెక్రటరీ, కారెస్పాండెంట్ కె. శివరామ కృష్ణ వైస్ చైర్మన్ పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని లెండి ఇన్‌స్టిట్యూట్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డీన్ జి. ప్రకాష్ బాబు తన బృందంతో కలిసి విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డీన్లు, డైరెక్టర్లు, ప్లేస్‌మెంట్ అధికారులు, ట్రైనింగ్ భాగస్వాములు, అసెస్‌మెంట్ ఏజెన్సీలు, ఎడ్టెక్ సంస్థలు ,ఉన్నత విద్యా రంగ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో ప్లేస్‌మెంట్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే వేదికగా నిలిచింది.